ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

బుధవారము, ఆగస్టు 23, 2006

12 వ శా. స. VII స. వాల్యూం -- VI నంబరు --5

శక సంవత్సరము - 1928, భాద్రపదం - 1

## WEDNESDAY, THE 23rd AUGUST, 2006

**12 L.A. VII S. VOL-- VI No. - 5**

1 **- Bhadra, 1928 - S.E.**

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ |
| | | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| | | శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ యు. జగదీశ్వర్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎన్. అంజయ్య |
| | | శ్రీ డి.శివరావు |
| | | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోసు |
| | | శ్రీ కె. తులసీరాం |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. గిరిజా సుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
( ఏడవ సమావేశము : ఐదవ రోజు )
**బుధవారము, ఆగస్టు 23, 2006**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

# విషయ సూచిక


1. సభా కార్యక్రమము

    వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు (అనుబంధము -1)
3. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము-2)
4. ప్రకటన

    శాసనసభ్యులు శ్రీ టి.దేవేందర్ గౌడ్ మరియు శ్రీ కె.హరీశ్వర రెడ్డి అరెస్ట్ మరియు విడుదల గురించి

5. సభా కార్యక్రమము


-------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER : Adjournment Motions have been received today.

1. Adjournment Motion given notice of by Dr. N.Janardhan Reddy garu and others regarding the cancellation of Pattas sanctioned by the previous Government in Hyderabad and Ranga Reddy districts and the undemocratic acts of the Government on the persons agitating against the same, is disallowed.

2. Adjournment Motion given notice of by Dr. G.Vijaya Rama Rao garu and others regarding the need to adopt a Resolution for separate Telangana State, is disallowed.

3. Adjournment Motion given notice of by Sri Nomula Narsimhaiah garu and others regarding the abnormal delay in implementation of G.O.610 and Girglani Commission Report, is disallowed.

4. Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy garu and others regarding revival of Regional Development Boards and implementation of G.O. 610, is disallowed.

5. Adjournment Motion given notice of by Sri G.Kishan Reddy garu regarding the need to take up measures for the welfare of daliths in the State, is disallowed.

6. Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu garu regarding the creation of Metpalli Revenue Division, is disallowed and

7. Adjournment Motion given notice of by Sri L.Raja Rao garu regarding the welfare measures for scheduled castes and schedules tribes, is disallowed.

(టి.ఆర్.ఎస్. పార్టీ శాసనసభ్యులు జై తెలంగాణా, జై జై తెలంగాణా అన్న నినాదాలు చేశారు. )

మిస్టర్ స్పీకర్ :- ఈ రోజు చేపట్టాల్సిన ఎజండా ఉంది. ఎజండా పూర్తి అయిన తరువాత మీరు లేవనెత్తిన అంశాలు ఏ విధంగా చర్చించాలో నేను మాట్లాడి చెపుతాను. Minority welfare is scheduled for discussion.

(అంతరాయం)

దయచేసి మీరంతా సహకరిస్తే అన్ని అంశాలను టేకప్ చేయవచ్చు. G.O.No.610 is already listed in the agenda.

(తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు 'రాష్ట్ర ప్రభుత్వ దమన చర్యలు నశించాలి' పేదవాని పొట్ట కొట్టడమేనా ఇందిరమ్మరాజ్యం' అనే ప్లకార్డులను ప్రదర్శించారు.)

(తెలుగుదేశం, టి.ఆర్.ఎస్. పార్టీ శాసనసభ్యులు చాలా మంది పోడియం వద్దకు వెళ్లారు.)

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :- జి.ఓ. 610పై చర్చ కావాలని అడిగారు. ఈ విధంగ సభలో అల్లరి చేస్తే చర్చ జరపడం కష్టమౌతుంది.

(టి.ఆర్.ఎస్. శాసనసభ్యులు 'త్యాగాలకు వెరవం, పోరాటం వదలం', 'తెలంగాణా యోధులారా ఏకంకండి' అంటూ నినాదాలు చేశారు)

మిస్టర్ స్పీకర్ :- ఇప్పటికే నాలుగు నిమిషాల సమయం అయిపోయింది. హౌజ్ ప్రారంభమైన వెంటనే ఈ విధంగా పోడియ వద్దకు రావడం సరికాదు. ఈ రోజు ఎజండా చాలా ఉంది. దయచేసి సభ్యులు తమ తమ స్థానాల్లో కూర్చోండి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :- మీకు చర్చ కావాలంటే, ఏ విధంగా మాట్లాడాలో చెపుతాను. దయచేసి మీరు మీ మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి.

(అంతరాయం)

MR.SPEAKER : The House is adjourned for 15 minutes.

(The House then adjourned for 15 minutes)

(The House re-assembled at 9.05 A.M and the Hon'ble Speaker was in the Chair.)

(టి.ఆర్.ఎస్. పార్టీ శాసన సభ్యులు జై తెలంగాణా, జై జై తెలంగాణా అంటూ నినాదాలు చేశారు.)

MR. SPEAKER: I am appealing once again మీ మీ సీట్లకి వెళ్లి కూర్చోండి. మీరు లేవనెత్తిన అంశాలు ఏవిధంగా చర్చించాలో ఆలోచిద్దాము. ఈ విధంగా సభని నడిపించాలంటే నాకు ఇబ్బందౌతుంది. ఎజండా ప్రకారం చర్చించాల్సిన అంశాలు చాలా ఉన్నాయి. మీరు ఇక్కడ (పోడియం) నుండి ఏమి చెపుతున్నా అవి రికార్డుల్లోకి వెళ్లవు. దయచేసి సహకరించండి. I am appealing to all the Hon'ble Members to go back to their seats.

(తెలంగాణా ద్రోహులను తరిమి కొట్టండి అంటూ నినాదాలుచేశారు.)

విజయరామారావు గారు మీ పార్టీ సభ్యులు ఈ విధంగా గొడవచేస్తుంటే ఎట్లా. ముందు మీ పార్టీ సభ్యులను వారి వారి స్థానాల్లో కూర్చోమనండి. అప్పుడు మీకు మాట్లాడడానికి మైక్ ఇస్తాను. First go back to your seats.

(అంతరాయం)

గత మూడు రోజుల నుండి వచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్స్‌కి సంబంధించిన అంశాలు ఎజండాలో వచ్చాయి. డ్రౌట్ మరియు జి.ఓ. నెం.610పై చర్చ కుడా చేద్దామని అన్నాను. The issue of lands has been agreed. Minority Welfare has been agreed. రోజూ ఉదయాన్నే అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇచ్చి ఆ తరువాత చర్చలేకుండా చేసుకొంటే How can I help you? I am appealing to all the Floor Leaders ప్రొద్దున్నే అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇస్తే, మీరు లేవనెత్తిన ప్రతి అంశం ఎజండాలో ఏదో ఒక విధంగా వస్తోంది కదా. ఈ విధంగా సభని ఆపడం మంచిది కాదు. సభ్యులు మాట్లాడే ప్రతి అంశం ముఖ్యమైనదే. గౌరవ సభ్యులు మీ మీ స్థానాలకు వెళ్లండి. మీరు ఏ విషయంపైన అయినా చెప్పదలచుకొంటే చర్చ ద్వారా చెపితే పరిష్కారం లభిస్తుంది. ఈ విధంగా పోడియం దగ్గరకు వచ్చి చెపితే కాదు. I am appealing to all the Members మీ మీ స్థానాల్లో వెళ్లి కూర్చోండి. మీ ఆవేశము ఆరోపణలు ఏవిధంగా ఉన్నా అవన్నీ చర్చల ద్వారానే పరిష్కరించబడతాయి. చర్చల్లో ఏ విధంగా లాభం చేయాలో మీతో మాట్లాడి ఫైనలైజ్ చేస్తాను. దయచేసి మీ మీ స్థానాల్లో కూర్చోండి.

(అంతరాయం)

ఉ.9.10

MR. SPEAKER: Please go back to your seats. మీరు ఈ విధంగా చెస్తే ఎలాగండీ? మీరు మాట్లాడే ఏ ఒక్క ఇష్యూ కూడా రికార్డులోకి కావడం లేదు. మీరు మీ మీ సీట్లలోకి వెళ్లండి. వెళ్లి కూర్చోండి. మీరు ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ ఏ విధంగా ఉందో చర్చించే స్కోప్ ఉందో అది నేను మాట్లాడతాను. Every adjournment motion is important. I am not disputing it. ప్రాధాన్యం లేనిది అని అనడం లేదు. ఏ విధంగా చర్చించాలో ఆ విధంగా చూద్దాము. Please go back to your seats. I will find a way out. But this is not the way. దయ చేసి అర్థం చేసుకోండి. నిన్న మొన్న అనేక

అంశాలు ఉన్నాయి మాట్లాడాలి మాట్లాడాలి అని మీరు అన్నారు. ఈ రోజు అన్నీ ఎజెండాలోకి వచ్చిన తర్వాత ఇలా అల్లరి చేయడం సరికాదు. దయచేసి మీ మీ సీట్లలోకి వెళ్లండి.

(Members belonging to T.R.S. Party continued to stand at the Podium, raising slogans.)

The House is adjourned for fifteen minutes.

(The House adjourned at 9.11 a.m. for fifteen minutes)

(అసెంబ్లీ తిరిగి 10.50 నిముషములకు మొదలు అయినది, స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

(టిఆర్ఎస్ శాసన సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వచ్చి నినాదాలు చేశారు)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (అనుబంధము -1)

మిష్టర్ స్పీకర్: సభ్యులు దయచేసి మీ మీ సీట్లకు వెళ్లండి. మీరు చెప్పిన ప్రకారంగా ఈరోజు ఎజండా చాలా వున్నది. All the questions are deemed to have been answered.

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము-2)

### ప్రకటన

### శాసన సభ్యులు శ్రీ టి.దేవేందర్ గౌడ్ మరియు శ్రీ కె.హరీశ్వర రెడ్డి అరెస్ట్, విడుదల గురించి

I am to announce to the House that Sri T. Devender Goud and Sri K. Harishwar Reddy, Ms.L.A. were arrested along with others on 22nd August, 2006 under Section 151 Cr.P.C. while holding a Dharna at Indira Parak. Later, he was released on bail.

(INTERRUPTIONS)

## సభా కార్యక్రమము

I am appealing to all the Members to please cooperate. విజయరామారావుగారు మీరు అన్నారు కరువుపై చర్చ కావాలి, 610 జిఒ, ఆన్ రింగ్ రోడ్డు - All these issues will come up only when the House is in order. దయచేసి మీ మీ సీట్లలోకి వెళ్లండి. ఈరోజు చాలా ఇష్యూస్ టేకప్ చేయాలని అనుకున్నారు. Please go back to your seats, we will find a way out. విజయరామారావుగారు ఇప్పుడు మీరు చెప్పారు అనేకమైన అంశాలు చర్చించేటివి అని ఉన్నాయి, మీరు 610 జిఒ అన్నారు మైనారిటి వెల్ఫేర్ అన్నారు రోజు అడ్జెర్నమెంటు మోషన్సు ఇస్తున్నారు, మళ్లీ సబ్జెక్టు రావడం లేదు అంటే - Yes, we will take it up. But this is not the way. మీరు లేవనెత్తిన అంశాలు ఎజండాలో పెడుతున్నాము. అవునండీ, ఔటర్ రింగ్‌రోడ్ మీద చర్చ కావాలి అన్నారు ఇన్‌క్లూడ్ చేశాము. 610 జిఒ మీద చర్చ కావాలి అన్నారు, అంగీకరించాము. మైనారిటి వెల్ఫేర్ మీద చర్చ కావాలి అన్నారు. I have agreed for it. రోజు ఒకఇష్యూ టేకప్ చేద్దాము. బిజినెస్ అడ్వైజరీ కమిటి తీసుకొన్న నిర్ణయం ప్రకారంగా..................

(INTERRUPTIONS)

అవునండీ అవి అన్ని చర్చకు వస్తున్నాయి. మనం రోజు ఎజండాలో ఉంచిన అంశాలు అన్ని ప్రజలకు సంబంధం ఉన్న అంశాలే, ప్రతి ఒక్క ఇస్యూ ఇంపార్టెంటే, మీ అందరి అభిప్రాయం మేరకే ఇవి అన్ని ఇస్యూస్ టేకప్ చేద్దామని నిర్ణయం చేశాము. అందుకే దీనికి పరిష్కారం చర్చల ద్వారానే అవుతుంది . సభలో చర్చ జరగాలి. అల్లరితో సమస్యలు పరిష్కారం కావు. అవునండీ ఇప్పుడు మీరు కోరిన మేరకే ఎజండాలో ఇన్క్లూడ్ చేయడం జరిగింది. మళ్లీ ఇంకా ఏమి చేయాలి. I am appealing to all of you to kindly go back to your seats. మీరు దయచేసి అర్ధం చేసుకోవాలి. గత 3 రోజులు నుంచి రోజు అడ్జెర్నమెంటు మోషన్సు వస్తున్నాయి. మీరు లేవనెత్తిన ఎడ్జెర్నమెంటు మోషన్సు చర్చకు తీసుకొనివస్తున్నాము. చర్చ జరగాలంటే ఈ విధంగా అయితే చర్చ జరగదు కదా, చర్చ జరగాలంటే హౌస్ ఆర్డర్లో ఉండాలి. ఈ ఇస్యూస్ అన్ని కూడా మీ కోరిక మేరకే ఆ ఇస్యూ టేకప్ చేస్తున్నాము. మీరు 610 జిఓ కావాలి అన్నారు Yes, we will take it up. అవునండీ ఎడ్జర్నమెంటు మోషన్సుకు ఏ రూపకంగా చర్చించాలో నేను మీతో మాట్లాడాను. మీరు చెప్పిన మేరకే అన్ని ఇస్యూస్ కూడా టేకప్ చేస్తున్నాము. ఇప్పుడు మీరు భూసేకరణపై చర్చ కావాలి అన్నారు, కరువు పై చర్చ కావాలి అన్నారు, మైనారిటి వెల్ఫేర్ కావాలి అన్నారు. చర్చ కావాలంటే మళ్లీ అల్లరి చేస్తే ఏ విధంగా చర్చ జరగాలి చెప్పండి మీరు. What is this? ఈ అంశాలు అన్ని చర్చించాలి అంటే ఏ విధంగా చర్చించాలి చెప్పండి. How can we continue this? It cannot be done. ఇది పద్ధతి కాదు అండీ . ఈ శాసన సభలో చర్చలు ద్వారానే జరుగుతాయి పరిష్కారాలు. మీరు ఒకసారి దయచేసి ఒకసారి ఎజండా చూడండి. మీరు అడిగిన ప్రతి ఒక్క అంశం ఈ రోజు ఏజండాలో వున్నది. అవి చర్చిస్తే అన్ని పూర్తి అవుతాయి. This House cannot continue to be in this state. ఈ హౌస్లో ఈ విధమైన అల్లరి పరిస్థితులలో ఉండడానికి వీలు వుండదు అండీ, ఏదన్నా చర్చిద్దాము, చర్చించడానికి నేను మార్గాలు చూపించాను. ఎప్పుడు ఏ రోజు చర్చించాలనో పిల్చిమాట్లాడుతాను. మీరు ఆవేదన అంతా కూడా చర్చల ద్వారా తెల్పండి ఈ విధంగా కాదు. మనందరం బాధ్యతగల శాసన సభ్యులం అండీ. మీరు చర్చల ద్వారా మాట్లాడాలి అంతే, మీరు దయచేసి అర్ధం చేసుకోవాలి. మీరు ఏ ఏ అంశాలు అడిగారో అన్ని ఈ రోజు ఎజండాలో వచ్చాయి, ఈ విధంగా కాదు. మీ కోరిక మేరకే అన్ని ఎజండాలో పెట్టాము. ఇప్పుడు మీరు సహకరిస్తే అవి అన్ని చర్చకు వస్తాయి లేకుంటే వీలు కాదు. చేయవలసిన కార్యక్రమాలు అన్ని చేశాను. మీకు ఏ ఇస్యూ కావాలో అంటే ఆ ఇస్యూ పెట్టారు. ఆ రోజు చర్చిద్దాము అంటే ఆ రోజు చర్చ ఏలౌ చేస్తున్నాము. ఈ విధంగా అయితే చర్చలు రావు. మీరు దయచేసి వెళ్లి కూర్చొండి . మీరు దయచేసి అర్ధం చేసుకోండి, మీ సీట్లలోకి వెళ్లి కూర్చొండి. డైలీ ఎజండాలో అంశం ఇన్క్లూడ్ చేయాలి ఆ అంశం ఇన్క్లూడ్ చేయాలని చెప్పారు. I will facilitate the discussion but this is not the way. I am sorry. మీరు ఎలా అండీ రోజు ఒక కొత్తఇస్యూ తీసుకొని వస్తారు మీరు, ఈ రోజు ఈ అంశం కావాలంటే మళ్లీ మాట్లాడారు. Narasimha Reddy garu, please go back to your seats. మీ కోరిక మేరకే మీరు అడిగారు కదా మీకు 610 జిఓ కావాలి.

(INTERRUPTIONS)

This House is totally in disorder. I cannot help it. I am sorry.

ఉ.11.00

MR. SPEAKER: I cannot help. జి.ఓ.610, భూసేకరణలపై చర్చ కావాలని మీరే అడిగారు క దా? అవన్నీ ఈరోజు ఎజెండాలో ఉన్నాయి. Please cooperate.

(అంతరాయం)

(ఈ సందర్భంగా టి.ఆర్.ఎస్. సభ్యులు “ జై తెలంగాణా, జైజై తెలంగాణా” అంటూ పోడియంవద్ద నినదించారు)

MR. SPEAKER: I am appealing once again. మీరు లేవనెత్తుతున్న అంశాలన్నీ చర్చలద్వారానే పరిష్కారమవుతాయి, దయచేసి సహకరించండి.

(అంతరాయం)

(ఈ సందర్భంగా టి.ఆర్.ఎస్. సభ్యులు “ విడిపోదాం, విడిపోదాం, అన్నదమ్ములవలే విడిపోదాం” అంటూ నినదించారు)

MR. SPEAKER: The House is adjourned for 15 more minutes.

(Then the House adjourned at 11.01 AM for 15 minutes.)

**( విరామానంతరం సభ ఉదయం 11.50 గంటలకుతిరిగి సమావేశమయింది. గౌ. సభాపతిఅధ్యక్ష స్థానంలో వున్నారు)**

( తెలంగాణా రాష్ట్ర సమితికి చెందిన శాసనసభ్యులు స్పీకర్ పోడియం వద్ద బైటాయించి "జై తెలంగాణా"....... "కె సి ఆర్ జిందాబాద్" అంటూ నినాదాలు చేయసాగారు.)

మిస్టర్ స్పీకర్: సభ ఈ రోజు సభ ఉదయం సమావేశం కాగానే మీరు ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను డిసలౌ చేస్తూ దానిని చర్చించడానికి వున్న మిగతా ఆప్షన్స్ గురించి తెలియజేస్తూ మిమ్మల్ని ఒప్పించే ప్రయత్నం చేశాను. I am sorry, I cannot help any more. మీ అందరికీ మరొకసారి అప్పీల్ చేస్తున్నాను. ఇది పద్ధతి కాదు. మంచి సాంప్రదాయం కాదు.I request you to please go back to your seats. I am appealing to all the Members. విజయరామారావు గారూ ఈ పద్ధతిలో కొనసాగించడం బాగుండదు. నేను ఆల్‌రెడీ చెప్పాను. ఏదోవిధంగా చర్చించడానికి మార్గాలు చూస్తానని.... హౌస్‌కు కొన్ని పరిమితులు, సంప్రదాయాలు, కన్వెన్షన్స్ వుంటాయి. వాటిని పాటించడానికి అందరూ సహకరించాలి. మీరు ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ చదివి వినిపించాను.

డా. జి.విజయరామారావు: సార్, ఒకసారి మైక్ ఇవ్వండి.....

మిస్టర్ స్పీకర్: మీరు లేవనెత్తిన ప్రతి అంశాన్నిచర్చించడానికి మార్గాలున్నాయి. అయితే దానికి అందరూ సహకరించాలి. ఈ రోజు అజెండా చూడండి. మీరడిగిన ప్రతి అంశం వుంది. వరద సహాయక చర్యలు, కరువు పరిస్థితులు, రింగ్ రోడ్ నిర్మాణం, 610 జి ఒ , మైనారిటీ వెల్ఫే ర్ ఇవన్నీ వున్నాయి. ఇవన్నీ చర్చించడానికి మీరు సహకరించాలి. కాని మీరు ఈ విధంగా చేస్తే అవన్నీ డిస్కస్ చేయడానికి అవకాశముండదు. కాబట్టి మీరు సహకరిస్తే అవన్నీ డిస్కస్ చేయవచ్చు.

(స్పీకర్ పోడియం వద్ద నున్న తెరాస సభ్యులు "జై తెలంగాణా" అంటూ నినాదాలు చేయసాగారు.)

ఇప్పటికే రెండు సార్లు హౌస్‌ను అడ్జర్న్ చేయడం జరిగింది. ఈ రెండు సార్లు మీతో మాట్లాడాను. దయచేసి అందరూ సహకరించాలి. ప్లీజ్ గో బ్యాక్ టు యువర్ సీట్స్.... మార్నింగ్ ఇక్కడికి రాగానే అడ్జర్న్‌మెంట్ మోషన్స్ డిసలౌ చేస్తూ వాటిని చర్చించడానికి వున్న ఇతర మార్గాల గురించి చెప్పాను. అందరూ సహకరించాలి. అందరూ సహకరిస్తేనే ఈనాటి అజెండా పూర్తి చేయగలుగుతామని చెప్పాను. అలా చెప్పినప్పటికీ మీరు ఈ విధంగా చేయటం సరియైనది కాదు. Please try to understand the situation.

(పోడియం వద్ద నున్న తెరాస సభ్యులు " తెలంగాణావాదులారా ఏకం కండి" అంటూ నినాదాలు చేశారు.)

మీరు అడిగిన విషయాలన్నీ డిస్కషన్‌కు రావడానికి వున్న మార్గాల గురించి మీకు చెప్పి ఎంతో ఓపికతో మిమ్మల్ని ఒప్పించే ప్రయత్నం చేశాను.ది హౌస్ ఈ జ్ నాట్ ఇన్ ఆర్డర్. ఇటువంటి పద్ధతులలో హౌస్‌ను నడపడానికి వీలు వుండదు. దయచేసి సహకరించండి. మీ సీట్లలో కూర్చోండి. మీరు అడిగిన ప్రతి ఒక అంశాన్నీ

చర్చించడానికి ప్రయత్నం చేస్తాను. ఆ ప్రయత్నంలో మీ అందరి సహకారం కూడా కావాలి కదా? దయచేసి అందరూ వెళ్లి కూర్చోండి.

(తెలంగాణా మృతవీరులకు జోహార్..... జోహార్ అంటూ స్పీకర్ పోడియం వద్ద నున్న తెరాస సభ్యులు నినాదాలు చేయసాగారు)

I am sorry, this is not the way. In spite of my repeated requests, you are continued to stall the proceedings. I am sorry, I cannot help. మీరు నిరసన తెలిపారు. ఏ ఆప్షన్స్ వున్నాయో అవన్నీ మీ ముందు పెట్టాను. మీ నిరసన, మీ ఆవేదన, మీ డిమాండ్స్ అన్నీ కూడా సభలో తెలియజేశారు. మీరు రెండు, మూడు సార్లు మీ నిరసన కూడా తెలియజేశారు. ఇక దయచేసి సహకరించండి. ప్లీజ్ గో బ్యాక్ టు యువర్ సీట్స్.

(స్పీకర్ పోడియం వద్ద నున్నతెరాస సభ్యులు "తెలంగాణా మృత వీరులకు జోహార్....... జోహార్ " "కేసీఆర్ నాయకత్వం వర్థిల్లాలి " "జై తెలంగాణ " అంటూ నినాదాలు చేయసాగారు. )

I am sorry, the House cannot be in a state of pandemonium for too long a period. I request you to please resume your seats.

(Interruptions)

I am sorry, I cannot continue the House like this. I am appealing to all the Members to kindly go back to your seats.

(Interruptions)

The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow i.e. on Thursday, the 24th August, 2006.

(The House then adjourned at 12.00 Noon to meet again at 8.30 a.m. on Thursday, the 24th August, 2006)